తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, నవంబర్ 18, 2025 | సంపుటి-1 సంచిక-335 పేజీలు-12

The Largest Readers Local Digital Daily

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ
# పనుల్లో వేగం పెంచాలి



- స్పెషల్ డ్రైవ్ తో పూర్తి చేయండి
- అధికారులు క్షేత్ర స్థాయిలో దృష్టి పెట్టాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- టేక్మాల్ మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనుల పరిశీలనలో కలెక్టర్ వెల్లడి

4



# కాసుపత్రుల మాఫియా!

- సంపాదన కోసం వైద్యుల అడ్డదారులు
- అవసరం లేకున్నా రోగులకు మందులు రాస్తున్న వైనం
- మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు
- జిల్లాలో ఏటా రూ.కోట్లలో మెడికల్ వ్యాపారం

3

మాఫియా అంటే కిడ్నాప్ లు, సెటిల్మెంట్లు చేయడం.. భూ కబ్జాలు, హత్యలకు పాల్పడడం... ఏది చేసినా దాని అంతిమ లక్ష్యం డబ్బు సంపాదనే..ఇప్పుడు మెదక్ జిల్లాలో వైద్యం కూడా మాఫియానే తలపిస్తోంది. ఎంతో పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న చాలా మంది కాసుల కోసం కక్కుర్తి పడుతున్నారు. ఆస్పత్రుల్లో కొనసాగే మందుల దుకాణం నుంచి సేల్స్ రిప్రెజెంటేటీవ్ వరకు కమీషన్లు వసూలు చేస్తున్నారు. భారీగా వెనకేసుకుంటున్నారు. రోగులను నిండా ముంచుతున్నారు. కానీ సామాన్యులకు ఇది ఆర్థికంగానే కాకుండా. ఆరోగ్య పరంగానూ నష్టం కలిగిస్తోంది..

(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్)

## మా భూములు మాకు ఇప్పించండి

- అనంతారం గ్రామస్తులు వేడుకోలు
- సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు
- అనంతారం రైతులకు న్యాయం చేయండి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

5





4

## వైద్య విద్యారంగానికి మరొక గొప్ప మైలురాయి

- 20 ఎకరాల విస్తీర్ణం 180 కోట్ల వ్యయంతో ప్రభుత్వ వైద్య కళాశాలకు శంకుస్థాపన
- మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

## చట్టబద్ధమైన మార్గంలోనే ప్రజలకు న్యాయం

- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

4

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

- సర్వే నంబర్ 457/2 ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు



5

# నిరుపయోగంగా బస్ సెంటర్లు







**హత్నూర, నవంబర్ 17,(సిరి న్యూస్):**
ఆర్టిసి బస్టాండ్ సెంటర్లు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం తో నిరుపయోగంగా మారింది. నిత్యం ఏదో ఒక పనిమీద కు వెళ్ళే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పాఠశాలలో చదువుకునే విద్యార్థులు బస్సు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి కూర్చొని స్థలం లేక అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ ఉన్న కనీస సౌకర్యాలు లేక పోవడంతో రోడ్లపైనే బస్సు కోసం వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. కుక్కలు, పందులు , పాత సామాన్లు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండి మూలకేసిన స్టోర్ రూమ్ తయారు అయ్యాయి.ఇది వడ్డేపల్లి, మల్కాపూర్ బస్టాండు ల పరిస్థితి ఇది ఈ బస్టాండులు ప్రజా అవసరాల కు గత సంవత్సరాల క్రితం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డేపల్లి, మల్కాపూర్ సెంటర్లో వద్ద నిర్మించారు.రాత్రి అయితే వెలుగు లేని చీకటి బస్టాండ్ ఇవి, ఇక్కడ ప్రాంత ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామ ప్రజలు సైతం ప్రయాణికులతో కిటకిటలాడు తుండేవి కానీ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం మా, లేక ప్రయాణికుల దురదృష్టకరమో బస్టాండ్ లా పరిస్థితి ఇలా తయారయింది. బస్టాండులో కనీస సౌకర్యాలు చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో నిండి కుక్కలు ,పందులు తిరుగుతూ పాడుపడిన నిర్మాణంలో మారింది. ప్రయాణికులు చెట్ల కింద, మండుడు ఎండలో , వర్షాకాలంలో వర్షంలో తడుస్తూ రోడ్లపైనే నిలుచవలసిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులకు కూర్చోవడానికి , మరుగుదొడ్లు, త్రాగడానికి నీరు లేకపోవడంతో వచ్చే ప్రయాణికులకు తీవ్రంగా ఇబ్బందులను ఎదురుకుంటున్నారు. ప్రయాణికులు నిలుచుకుందాం అంటే సరైన ప్రదేశం లేదంటూ, ఇలాంటి సమస్యలపై అధికారుల ను చెప్పినా పట్టించుకోక నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ బస్టాండులలో నిత్యం చుట్టు ప్రక్కల ఉన్న పరిశ్రమలకు వెళ్లే కార్మికులు ప్రయాణిస్తూ ఉంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండులను ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఇలా నిరుపయోగంగా మారిన ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లను ఉన్నత అధికారులు స్పందించి ప్రయాణికులకు ఉపయోగంగా పడేలా చర్యలు తీసుకుంటారు లేదో వేచి చూడాల్సి ఉంది.



# ప్రజల సౌకర్యార్థం ఐదు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు

- **జాతీయ రహదారి విస్తరణ పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే జీఎంఆర్**

**పటాన్ చెరు, నవంబర్,17, (సిరి న్యూస్):** మదీనా గూడ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా ప్రజల సౌకర్యార్థం పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రపురం డివిజన్, పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఐదు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్ట బోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం జాతీయ రహదారుల సంస్థ, పోలీసు, ట్రాఫిక్ శాఖల అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించ బోయే స్థలాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిహెచ్ఎల్ చౌరస్తా నుండి పటాన్ చెరు పట్టణం లోని సాకి చెరువు వరకు ప్రతిరోజు నిత్యం వేలాది మంది ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం రహదారి ని దాటు తూ ఉంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను ఐదు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించ బోతున్నట్లు తెలిపారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్, బీరంగూడ ఐటిఐ, రామచంద్రపురం రైల్వే లైను, పటాన్ చెరు బస్టాండ్, పటాన్ చెరు సాకి చెరువు సమీపంలో వీటిని నిర్మించ బోతున్నట్లు తెలిపారు. విశాలమైన విస్తీర్ణంతో, లిఫ్ట్ సౌకర్యంతో వీటిని నిర్మించ బోతున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువు లోగా రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని.. ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, డిఎస్పి ప్రభాకర్, సిఐలు వినాయక్ రెడ్డి, లాలు నాయక్, ఎక్సైసీఐ పరమేశ్వర్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు శాస్త్రి, రమేష్, పాల్గొన్నారు.








# కాసుపత్రుల మాఫియా!

మాఫియా అంటే కిడ్నాప్ లు, సెటిల్మెంట్లు చేయడం.. భూకబ్జాలు, హత్యలకు పాల్పడడం... ఏది చేసినా దాని అంతిమ లక్ష్యం డబ్బు సంపాదనే..ఇప్పుడు మెదక్ జిల్లాలో వైద్యం కూడా మాఫియానే తలపిస్తోంది. ఎంతో పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న చాలా మంది కాసుల కోసం కక్కుర్తి పడుతున్నారు. ఆస్పత్రుల్లో కొనసాగే మందుల దుకాణం నుంచి సేల్స్ రిప్రజెంటేటీవ్ వరకు కమీషన్లు వసూలు చేస్తున్నారు. భారీగా వెనకేసుకుంటున్నారు. రోగులను నిండా ముంచుతున్నారు. కానీ సామాన్యులకు ఇది ఆర్థికంగానే కాకుండా. ఆరోగ్య పరంగానూ నష్టం కలిగిస్తోంది..

## సంపాదన కోసం వైద్యుల అడ్డదారులు

- అవసరం లేకున్నా రోగులకు మందులు రాస్తున్న వైనం
- మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు
- జిల్లాలో ఏటా రూ.కోట్లలో మెడికల్ వ్యాపారం

(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్) మెదక్ జిల్లాలో సుమారు 150 పైగా ప్రయివేటు ఆస్పత్రులున్నాయి. ప్రధానంగా మెదక్, నర్సాపూర్, కౌడిపల్లి రామాయంపేట, చేగుంట, తూప్రాన్, పెద్దశంక రంపేట తదితర పట్టణాల్లో ఎక్కువగా ఉన్నా యి. ప్రభుత్వాస్పత్రుల్లో సక్రమమైన వైద్య సదు పాయాలు అందక చాలా మంది ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. అప్పో సొప్పో చేసి ప్రాణాలు కాపాడుకోవాలని ఆరాట పడుతున్నారు. ప్రజావసరాన్ని అవకాశంగా తీసుకుని చాలామంది వైద్యులు స్వలాభం పొందుతున్నారు.

### జిల్లాలో దగా ఇలా...

ఏదో ఒక అనారోగ్యం తలెత్తగానే వైద్యుని వద్దకు వెళ్తుంటాం. సమస్యను బట్టి సంబంధిత వైద్యుడిని సంప్రదించడానికి ఒక్కో తీరులో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. వైద్యులు మానసిక స్థితిని అంచనా వేసి, చిన్న సమస్య అయినా సరే ఇష్టానుసారంగా మందులు రాస్తుంటారు. కొన్ని సమయాల్లో టెస్టులు కూడా రాస్తుంటారు. కొన్ని టెస్టులు వచ్చిన సమస్యకు సంబంధం కూడా ఉన్నట్టు అనిపించదు. ఈ అనుమానం ఎవరైనా ప్రస్తావిస్తే, ఏవేవో సమాధానాలు చెప్తుంటారు. ఒకవేళ అవి చేయించకపోతే సమస్యపరిష్కారం కాదేమోనని, వెంటనే ఆ పరీక్షలు చేయించుకుంటాం, అన్నీ అయ్యాక కొద్ది రోజులు తప్పనిసరిగా మందులు వాడాలంటూ రాస్తారు. అందులో కొన్ని అవసరమున్నవి ఉంటే, మరికొన్ని ఒకే డ్రగ్గు సంబంధించి వేర్వేరు పేర్లతో ఉంటాయి. మందులపై అందరికీ అవగాహన ఉండకపోవడంతో, మందులు వాడకపోతే సమస్య పరిష్కారం కాదేమోనని అప్పో సొప్పో చేసి మరీ కొనాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఆ మందులు అన్ని షాపుల్లోనూ లభించవు. ఆ ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయ. ఇక తప్పక ఆ దుకాణాల నుంచే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది..

### గుడ్ విల్‌ను బట్టి కమీషన్లు

ఆస్పత్రుల పరిసరాల్లో ఉండే మెడికల్ దుకాణదారులు ఆస్పత్రులు టై ఆప్ చేసుకుంటాయి. మెడిసిన్స్ కోసం వారి దుకాణాలకే రోగులను పంపిస్తే వచ్చే వాటాలో కమీషన్ రూపేణా వైద్యులకు ఎంతో కొంత ముట్టజెప్తుంటారు. అంతేకాదు కొందరు వైద్యులు తమకున్న పేరును బట్టి గుడ్ విల్ రూపంలో కమీషన్లు వసూలు చేస్తున్న ట్లు స మాచారం. జిల్లాలో అత్యధికంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యులు సొంత మెడికల్ దుకాణాలను తమ బంధువుల ద్వారా నిర్వహిస్తున్నారనేది జగమెరిగిన సత్యం. అంతేకాదు తమ కంపెనీ మెడిసన్స్ ప్రమోట్ చేసుకునేందుకు వచ్చిన సేల్స్ రిప్రజంటేటివ్ నుంచి అధికంగా కమీషన్లను డిమాండ్ చేస్తునట్టు తెలుస్తోంది. ఇందుకు ప్రతిఫలంగా రోగులకు అవసరం ఉన్నా లేకున్నా మందులు రాస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. సాధారణంగా ఏ చిన్న రోగం వచ్చినా మల్టి విటమిన్స్, మల్టి మినరల్స్, యాంటి బయెటిక్ రాస్తున్నారు. ఏ నొప్పి వచ్చినా పెయిన్ కిల్లర్స్ రాస్తున్నారు. ఈ మందుల వల్ల కడుపులో మంట వస్తుందంటూ దానికోసం వేరే మెడిసన్స్ రాస్తుంటారు. ఎవరికి వారిని ఇవి ఏమంత పెద్ద విషయంగా అనిపించవు కానీ అంతిమంగా వీటి ద్వారా భారీ మొత్తంలో మెడికల్ దుకాణదారులకు లబ్ది చేకూరుతోందని తెలుస్తుంది.

### నెలలో రూ. కోట్లలో వ్యాపారం

జిల్లాలో నెలలో రూ.కోట్లలో మందుల వ్యాపారం సాగుతోంది. మెదక్ జిల్లాలో ఈ వ్యాపారం అధికంగా ఉందనే విమర్శలు ఉన్నాయి. రోగులు వేల సంఖ్యలో వస్తుండడంతో వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. డాక్టర్లు అవసరం ఉన్నా లేకున్నా కమీషన్ల కక్కుర్తి కోసం మందులు రాస్తు రోగులకు అంటగడుతున్నారు. మెదక్ జిల్లాలోని పలువురు పేరుమోసిన వైద్యులు వారి ఆస్పత్రుల ప్రాంగణాల్లో మెడికల్ దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి యాజమానుల నుండి రూ.కోటి వరకు డిమాండ్ చేస్తునట్టు ప్రచారంలో ఉంది. దీనిని బట్టే అర్థమవుతోంది జిల్లాలో మెడికల్ మాఫియా ఏ విధంగా రాజ్యమేలుతుందో అర్థమవుతోంది.



# వైద్య విద్యారంగానికి మరొక గొప్ప మైలురాయి

- 20 ఎకరాల విస్తీర్ణం 180 కోట్ల వ్యయంతో ప్రభుత్వ వైద్య కళాశాలకు శంకుస్థాపన
- మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ నవంబర్ 17 (సిరిన్యూస్):** ప్రభుత్వ వైద్య విద్యారంగానికి మరొక గొప్ప మైలురాయి అని మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల శివారులో ప్రభుత్వ వైద్య కళాశాలకు సర్వే నెంబర్ 890లో, 20 ఎకరాల విస్తీర్ణ భూమిలో, రాష్ట్ర ప్రభుత్వం రూ.180 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో, నూతన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. వైద్యరంగ అభివృద్ధికి ఇది ఓ చిరస్మరణీయ ఘట్టమని, జిల్లా విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడం, వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు, విద్యార్థులకు సహాయపడు తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ: "ప్రభుత్వ ప్రాధినిధ్యంతో, సమగ్ర వైద్యసదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.నూతన వైద్య కళాశాలతో జిల్లా అభివృద్ధి మరింత వేగంగా అభివృద్ధి



చెందుతుందన్నారు. ప్రాథమిక వైద్యంతో పాటు అత్యంత ప్రధానమైన వైద్య విద్యను అందించేలా మెడికల్ కళాశాలను రూపొందిస్తున్నామన్నారు. ప్రతిభావంతులకు మెడికల్ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు.నూతనంగా నిర్మించనున్న వైద్య కళాశాల భవనాలు, అనుబంధ హాస్పిటల్ ఆధునాతన వైద్య సదుపాయాలతో నిర్మాణాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపరింటెండెంట్ సునీత, డి సి హెచ్ ఎస్ శివ దయాల్, ఎంసీఏ హెచ్ ఓ డి రాజశ్రీ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గూడూరు ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.మేడి మధుసూదన్ రావు,మాజీ కౌన్సిలర్లు.ముత్యం గౌడ్ , బొద్దుల కృష్ణ,నార్వ లక్ష్మీనారాయణ గౌడ్, ప్రవీణ్ గౌడ్, బెండే రమేష్,మన్సూర్, విశాల్ రాజ్ ,వివిధ,ప్రొఫెసర్లు, ఆరోగ్య శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- స్పెషల్ డ్రైవ్ తో పూర్తి చేయండి
- అధికారులు క్షేత్ర స్థాయిలో దృష్టి పెట్టాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- టేక్మాల్ మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనుల పరిశీలనలో కలెక్టర్ వెల్లడి

**టేక్మాల్ నవంబర్ 17: సిరి న్యూస్):** నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లా లో వంద శాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం మీద...సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముందుగా అన్ని గ్రామాల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సుమారు 55 కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపు పూర్తి అయిందన్నారు. 2,439 ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేశారని,944 గోడలు పూర్తి చేశారని,673 స్లాబుల స్థాయిలో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 24 ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, ఇప్పటికీ 15 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగిందన్నారు. నిరుపేదలకు పక్కా ఇల్లు ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందని జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పురోగతి వేగం పెంచాలన్నారు. మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చే పట్టలేదో అధికారులు క్షేత్ర స్థాయి లోకి వెళ్లి లబ్ధిదారుల తో మాట్లాడి వారి సమస్య లు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు . ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యి ఎవరైనా ఇంకా మొదలు పెట్టని వారి ఇండ్లు రద్దు చేసి ,అవసరం ఉన్న లబ్ధి దారులకు ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. మార్కింగ్ చేసినప్పటికీ ఇంకనూ బెస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడి... వారి సమస్య లను తెలుసుకొని ఆ నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియాజ్ దీన్, పంచాయతి హౌసింగ్ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్, పాల్గొన్నారు.

# చట్టబద్ధమైన మార్గంలోనే ప్రజలకు న్యాయం

- ప్రజావాణి కార్యక్రమంలో 09 ఫిర్యాదులు
- సత్వర పరిష్కారానికి కృషి చేయాలి
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

**మెదక్ నవంబర్ 17 (సిరిన్యూస్):** చట్టబద్ధమైన మార్గంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు పేర్కొన్నారు.సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.జిల్లా నాలుదిశల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ గారికి వివరించారు. మొత్తం 09 ఫిర్యాదులను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి,వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు, పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తగిన సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి జోక్యం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలి. చట్టబద్ధమైన మార్గంలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. ప్రజల భద్రతను



కాపాడటం,వారితో మరింత దగ్గరగా ఉండటం మా ప్రధాన బాధ్యతని అన్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వేగవంతమైన పరిష్కారం అందిస్తున్నామని తెలిపారు.



# మా భూములు మాకు ఇప్పించండి



- అనంతారం గ్రామస్తులు వేడుకోలు
- సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు
- అనంతారం రైతులకు న్యాయం చేయండి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల రూరల్ నవంబర్ 17 ( సిరి న్యూస్) :** పట్టాగా ఉన్న భూములను ప్రభుత్వ భూములుగా నమోదు అయ్యాయి తిరిగి పట్టాగా రైతులకు అప్పగించాలి కలెక్టర్ ను కోరిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గుమ్మడిదల మండల పరిధిలోని అనంతరం గ్రామంలో సర్వే నెంబర్ 173, 174 గల భూములు అనంతరం గ్రామ రైతులకు పట్టాలుగా ఉండే ఇటీవల ధరణి తీసివేయడంతో భూముల విషయంలో మార్పులు చేర్పులు జరగడంతో ఇటీవల సర్వే నెంబర్ 173.174 గల భూములు ప్రభుత్వ భూములుగా నమోదు అయ్యాయి ఈ విషయంపై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు భూములపై పూర్తి వివరాలు తెలియజేశారు

అనంతరం ఆయన మాట్లాడు తూ ఎన్నో ఏళ్లుగా అనంతరం గ్రామ రైతులు సాగు చేసుకుంటున్న పట్టా భూములను ఒక్కసారిగా ప్రభుత్వ భూములుగా గుర్తించడంపై సరైన విధానం కాదని తెలి పారు. రైతులు పలుమార్లు దరఖాస్తులు సమర్పించినా అధికారులు స్పందించకపోవడం పై తీవ్రమైన అన్యా యం జరిగిందని పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకుని భూములను తిరిగి రైతుల పేర్లకే నమోదు చేయాలని కలెక్టర్ ను కోరారు. దశాబ్దాలుగా రైతులే సాగు చేస్తున్న భూములను ప్రభుత్వ భూములుగా మార్చడం అన్యాయం అని గోవర్ధన్ రెడ్డి అన్నారు. బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు



# అక్రమ నిర్మాణాల కూల్చివేత

- సర్వే నంబర్ 457/2 ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు

**అమీన్ పూర్, నవంబర్ 17, (సిరిన్యూస్):** అమీన్ పూర్ మునిసిపల్ సుల్తాన్పూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 457/2 ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తాహసిల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది, ఈ సందర్భంగ తహసిల్దార్ మాట్లాడు తూ మండల పరిధిలో సెలవు రోజు వస్తే చాలు అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నారని, ప్రభుత్వ స్థలాలను రక్షణకు కట్టుబడి ఉన్నామని, కబ్జాలకు పాల్పడితే ఇంతటి వారైన ఉపేక్షించేది లేదని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. అమీన్ పూర్ మండలం హైదరాబాద్ పట్టణానికి ఆనుకొని ఉండడంతో ఇక్కడ భూములు కోట్లు విలువ చేస్తుండడం, వాటికి తోడు ఈ మండలంలో అత్యధికంగ ప్రభుత్వ స్థలాలు ఉండడంతో అక్రమార్కులు కబ్జాలకు పాల్పడుతుండడం ఎక్కువ అయ్యాయని, ముఖ్యంగా మండలంలో క్షేత్రస్థాయిలో పరిశీలించే రెవెన్యూ ఇనిసెక్టర్లు (ఆర్ ఐ) లు లేకపోవడం వల్లనే ప్రభుత్వ స్థలాలు కబ్జాల గురవుతున్నాయని, జిల్ల కలెక్టర్ తక్షణమే స్పందించి మండలానికి కావలసిన ఆర్ ఐ లను సమకూర్చాలని కోరారు.









# మూగజీవాల వైద్యానికి పెద్దపీట

- **కోడ్ నాగ్సన్ పల్లి గ్రామాలలో పశువైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే**

**మెదక్ నవంబర్ 17 (సిరిన్యూస్) :** మూగ జీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ముందుకు పోతున్నామని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.సోమవారం పాప న్నపేట్ మండలం చికోడు,నాగసానిపల్లి గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన 02పశు వైద్యశాల భవనాలను ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగ జీవాలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలో పాపన్నపేట మండలం చికోడు గ్రామంలో,20లక్షల నాగ్సన్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న 02 పశువైద్యశాల భవనాలు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో పశు వైద్య భవనాలను నిర్మించడం తోపాటు అన్ని వసతులు కల్పించి పశుపక్షాదులకు డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య,పంచాయతీరాజ్ డి.ఇ పాండురంగారావు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, నాయకులు ప్రశాంత్ రెడ్డి,శ్రీకాం తప్పా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.. ఆపత్కా లంలో అండగా ఉంటాం నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా నిలబడతానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మండలంలోని యూసుఫ్ పేట గ్రామానికి చెందిన మస్కూరి లక్ష్మయ్య అనారోగ్య సమస్యలతో నిమ్స్ ఆస్పత్రిలో బాధపడుతున్న క్రమంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి మంజూరు పత్రాన్ని అందజేశారు.

# తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**తూప్రాన్ నవంబర్ 17 (సిరి న్యూస్) :** తూప్రాన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సోమవారం రోజు తుప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ తనిఖీ చేశారు ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు ఫైల్స్ ను పెండింగ్ లో ఉన్న కేసులగురించి తనే స్వయంగా బాధితులతో ఫోన్ లో మాట్లాడి తెలుసుకున్నారు తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఏమైనా అవసరాలు ఉన్నాయా ముఖ్యంగా మహిళా కానిస్టేబుల్స్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా పోలీస్ స్టేషన్ రిసెప్షనిస్ట్ ఐడి పార్టీ 100 డైల్ హైవే పెట్రోలింగ్ కోర్టు కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న రైటర్స్ మంచి ప్రతిభ కనబ రుచుకోవాలని ముఖ్యంగా ఇప్పుడు జరుగు తున్న ఆన్ లైన్ మోసాలు చెక్ బౌన్స్ కేసులు భార్యాభర్తల సమస్యలు ఆస్తి కుటుంబ తగా దాలకు సంబంధించి పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారికి చాలా సానుకూలంగా కూర్చోబెట్టి మాట్లాడి తగిన న్యాయం చేయాలి లేదా చట్ట ప్రకారం కోర్టుకు పంపాలి వాహనాలు నడిపే వారి పట్ల సరైన పత్రాలు లైసెన్సు లేని వారికి అవగాహన కల్పిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డ్రింక్ అండ్ డ్రైవ్ నిర్వహించేటప్పుడు ముందు వెనకాల వాహనాలను కనిపెడుతూ ఉండాలి అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది అని ఈ సందర్భంగా సూచించారు ముఖ్యంగా మండలంలో నేరచరిత్ర కలిగివున్న రౌడీ షీటర్స్ చైన్స్ నచర్స్ మీద గట్టినిగా ఉంచాలని డిఎస్పి నరేందర్ గౌడ్ ఆదేశిం చారు తనిఖీలో భాగంగా పాల్గొన్న తూప్రాన్ సీఐ రంగకృష్ణ తూప్రాన్ ఎస్ ఐ శివానందం 2 ఎస్ ఐ జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు..

# అనూహ్య ధర పలికిన సీజ్ చేసిన ఇసుక డంప్



**నార్సింగి, నవంబర్ 17 (సిరి న్యూస్) :** సీజ్ చేసిన ఇసుక వేలం ప్రభుత్వానికి కాసుల వర్షం కురిపించింది. గత శుక్రవారం రెవెన్యూ, పోలీస్ శాఖ సంయుక్తంగా దాడి నిర్వహించి దాదాపు 15 ట్రాక్టర్ల ఇసుక తో పాటు మరో 4 ట్రాక్టర్ల ఇసుక డంప్ సోమవారం మధ్యాహ్నం బహిరంగ వేలం వేస్తామని తహసీల్దార్ గ్రేస్ బాయి ప్రకటిం చారు. అంతకు ముందు ఉదయం ఇందిరమ్మ కమిటి సభ్యులు తహశీల్దార్ ను ప్రజావాణి సందర్భంగా కలిసి సీజ్ చేసిన ఇసుక ను కుదిరితే వేలం వేయకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తున్న వారికి ఉచితంగా పంపిణీ చేయాలని, లేదా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇసుకను అందించాలని వినతి పత్రాన్ని సమర్పిం చారు. అనంతరం తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ వంగ ప్రీతి రెడ్డి, ఎస్ఐ బీమరి సృజన, ఆర్ ఐ శ్రీధర్, జీపీఓ నాగరాజు, ఈఓ నాగభూషణం, శంఖాపూర్ పంచాయితీ కార్యదర్శి సమక్షం లో వేలం లో పాల్గొనడానికి వచ్చిన వారితో సమ్మతిస్తే సీజ్ చేసిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక సరఫరా గురించి చర్చించారు. ప్రత్యామ నాయ మార్గమే చూడాలని, ఇక్కడ ఉన్న ఇసుక సరిపోదని, ఒకరికి అంది ఒకరికి అందక పోతే ఇబ్బందులు తలెత్తుతాయని, డంప్ వేలం వేయడమే సరైందని చెప్పారు. అందుకు తహశీల్దార్ ఇసుక డంప్ వేలం వేయగా 13 మంది వేలంలో పాల్గొనగా బొండ్ల రాకేష్ 1.99 లక్షలకు దక్కించుకున్నారు. ఇసుక డంప్ అంత ధర పలకడం పై అందరూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు



- రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మెదక్ లో నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## కౌమార దశ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక కౌన్సిలింగ్

**మెదక్ నవంబర్ 17 (సిరిన్యూస్) :** కౌమర దశ పిల్లలకు విద్యార్థులకు గొప్ప అవకాశం అని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమారదశ పిల్లల ప్రవర్తనలో మార్పుపై ఒక నెల రోజులపాటు (14 నవంబర్ నుంచి 14 డిసెంబర్ వరకు) మెదక్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం కౌమార దశలో ఉన్న బాలబాలికల వారి మానసిక ప్రవర్తన, ఆరోగ్యం పై అవగాహన ,అనుకూల ప్రతికూల మార్పులు, ఒత్తిడి, ఆత్మవిశ్వాసం, విద్యపై అవగాహన, ఇలాంటి కార్యక్రమాలపై జిల్లా స్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు.కౌమార దశ పిల్లల్లో భయం ,వ్యాకులత, అసమర్థత, నిర్లక్ష్యం లాంటివి విడనాడి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ తెలంగాణ రాష్ట్రంలో నే మొట్టమొదటిసారిగా మన మెదక్ జిల్లాలో నిర్వహించడం ఈ జిల్లాలోని కౌమార దశ పిల్లలకు ఒక గొప్ప అవకాశం గా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కౌమారదశ విద్యార్థులకు, కౌమారదశ పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలింగ్ కోసం 9491098181 అనే టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హేమా భార్గవి, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన కోసమే ప్రజావాణి



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ నవంబర్ 17 (సిరిన్యూస్) :**పారదర్శక పాలన కోసమే ప్రజావాణి కార్యక్రమాన్నీ నిహస్తున్నామని,ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యాలయానికి జిల్లాలో వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు వచ్చి నేరుగా దరఖాస్తులు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 76 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ స్వీకరించారు.వాటిలో భూ భారతి 36,ఇందిరమ్మ ఇండ్లు 8,పింఛన్లు 7, ఇతర 25 ,తో మొత్తం 76 దరఖాస్తులు వచ్చాయన్నారు. స్వీకరించిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ డైరెక్టర్ అంత్యక్రియలు

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చిన్న శంకరంపేట నవంబర్ 17 (సిరి న్యూస్) :** మండలంలోని జంగరాయి సొసైటీ డైరెక్టర్ మినుపూరి సిద్దిరెడ్డి గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యానికి గురవగా నిన్న అర్థరాత్రి మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న BRS మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి జంగరాయి లో నిర్వహించిన అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు, మండల ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**శివంపేట్ నవంబర్ 17 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులకుహైదరాబాద్ లోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో బాధిత కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులుఉసిరికపల్లి గ్రామానికి చెందిన సిలువేరి సాయికిరణ్ కి మంజూరి అయిన సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల మాజీ వైస్ ఎంపిపి సిలువేరి ఆంజనేయులు, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యం డి లాయక్, బిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, పోతారం హరీష్ తదితరులుపాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**చేగుంట నవంబర్ 17 (సిరి న్యూస్) :** అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట మండల పరిధిలోని పెద్ద శివునూరు గ్రామానికి చెందిన మాదారం ఎల్లం (40 ) గ్రామపంచాయతీలో గత పది సంవత్సరాల నుండి సపాయి కార్మికుడిగా పనిచేస్తూ, జీవనం కొనసాగించేవాడు,, మూడు సంవత్సరాల క్రితం తన ఇంటి పైన లక్ష రూపాయల లోన్ తీసుకున్నాడు, అప్పు ఎలా తీర్చాలని బెంగతో, మనస్థాపం చెంది ఇంట్లో భార్యాభర్తల మధ్య రోజు గొడవ జరిగేది. మూడు నెల క్రితం అతను బైకుపై నుంచి కింద పడగా ఎడమ చేయి భుజము విరిగినది, దీనితో అప్పులు, ఇంకా ఎక్కువ కావడం తో సోమవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి చనిపోయినాడు, ఇట్టి విషయంలో మృతుని భార్య మాదారం సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

## మండల పాస్టర్ నూతన కమిటీ నియామకం

- ప్రెసిడెంట్ గా కృపా చంద్రపాల్ ఏకగ్రీవ ఎన్నిక



**శివంపేట్ నవంబర్ 17( సిరి న్యూస్) :** శివ్వంపేట మండలం పాస్టర్స్ నూతన కమిటీని సోమవారం నాడు ఎన్నుకోవడం జరిగింది,ఎన్నికి కార్యక్రమానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గల చర్చిలకు సంబంధించిన పాస్టర్స్ హాజరు కావడం జరిగింది,మండల పరిధిలోని దుర్గి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందరి కోరిక మేరకే ఈ నూతన పాస్టర్స్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్భంగా అందరూ పాస్టర్స్ అభిప్రాయాల మేరకే అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నవాబుపేట పాస్టర్ కృపా చంద్రపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, వైస్ ప్రెసిడెంట్ గా లాజర్(పోతుల బోగుడ),జనరల్ సెక్రెటరీ సెక్రెటరీ గా ఓబుల్లోజు కరుణాకర్,(ఉసిరిక పల్లి) జాయింట్ సెక్రెటరీ సెక్రటరీగా ఆనంద్ (గుండ్లపల్లి) ట్రెజరర్ గా సత్యం,(కొంతాన పల్లి) ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లుగా మార్కు (శివ్వంపేట) ఏసయ్య (కొత్తపేట), జకర్యా,(అల్లిపూర్),జోన తాను, (అల్లీపూర్), లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశంలో మాజీ ప్రెసిడెంట్ తిమోతి,శిరోమణి, ఫిలిప్, ఇతర పాస్టర్లు కూడా పాల్గొన్నారు,

## డిసెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు




**చేగుంట నవంబర్ 17,సిరి న్యూస్) :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినేట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలనోత్సవాల తర్వాత ఈ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఆమోదం తెలిపింది. మొత్తానికి డిసెంబర్‌లో ఈ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయ్యే ఛాన్స్ ఉంది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి ఆ తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# సమస్యల పరిష్కారాని కి నిరంతరం కృషి

- డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్
- స్థానిక సమస్యల పరిశీలన

**పటాన్ చెరు, నవంబర్, 17 (సిరి న్యూస్) :** సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తున్నట్లు పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు ఆయన పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి సమస్యల ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కాలనీ లలో జరుగుతున్న అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలను కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పరి శీలించారు. గౌతమ్ నగర్ కాలనీ లో పర్యటించిన కార్పొరేటర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను పరి శీలించారు. మ్యాన్ హౌస్ పైన మూతలు తప్పకుండా పరిశీలిస్తూ లేని చోట్ల మూతలు పెట్టాలని, అలాగే డ్రైనేజీ నాలాలు జామ్ అయిన చోట్ల పూడికతీత చేపడుతూ మురుగు నీరు రోడ్లపై ప్రవహించ కుండా చూడాలని జిహెచ్ఎంసి సిబ్బందిని ఆదేశించారు. శాంతి నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ గారు శాంతి నగర్ కాలనీలో 40 ఫీట్ల రోడ్డులో గల శ్రీ భగవాన్ సత్య సాయి బాబా వారి మందిరం వద్ద ఈ నెల 23 వ తేదీన సత్య సాయి బాబా వారి జయంతి వేడుకలు జరగనున్న సందర్భంగా ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించాలని కార్పో రేటర్ జిహెచ్ఎంసి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో పాటు జీ ఎచ్ ఎం సి ఎస్ ఎస్ పవన్, రాంకీ సంస్థ భాస్కర్ రెడ్డి, జీ ఎచ్ ఎం ఎల్ ఆంజనేయులు పాల్గొన్నారు. జాతీయ రహదారి వద్ద నుండి మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ వరకు ఎంజీ రోడ్డులో నూతనంగా నిర్మించిన సి. సి రోడ్డు ను కార్పొరేటర్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణం పూర్తయిందని, రోడు పైన క్యూరింగ్ కొరకు వేసిన మట్టిని తొలగింప జేసి నూతన రోడ్డు ను పటాన్ చెరు ప్రజలకు అందుబాటు లోకి తెస్తామని కార్పొరేటర్ తెలిపారు. పటాన్ చెరు కు ప్రధాన ప్రవేశ మార్గము గా ఉన్న ఈ రోడ్డు నిర్మాణం వల్ల పటాన్ చెరు పట్టణ వాసులకు ప్రయాణం చాలా సులభం కానుందని కార్పొరేటర్ తెలిపారు. అనంతరం జేపీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న బహిరంగ వ్యాయామశాల నిర్మాణం కొరకు కేటాయించిన స్థలాన్ని కార్పోరేటర్ పరిశీలిం చారు. బహిరంగ వ్యాయామ శాల నిర్మించేందుకు స్థలం సిద్ధంగా ఉందని, స్థలాన్ని సిద్ధం చేసి జీహెచ్ఎంసీ నిధులతో మరికొన్ని రోజుల్లో బహిరంగ వ్యాయామశాల నిర్మాణ పనులను చేపడతామని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో జీ ఎచ్ ఎం సి, ఏ ఈ శివ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ పాల్గొన్నారు. అనంతరం డివిజన్ పరిధి లోని ముదిరాజ్ బస్తీలో పర్యటించిన కార్పొరే టర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను పరిశీలిం చారు. పలు చోట్ల నాలాలు జామ్ అవ్వడం వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుందని వెంటనే పూడిక తీత పనులు చేపట్టి, సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందిని ఆదేశించారు.




# టీచర్లు మరింత కృషిచేయాలి

- విద్యా శాఖా జిల్లా ప్రత్యేక అధికారి ఎస్ సి ఈ ఆర్ టీ డైరెక్టర్ గాజర్ల రమేష్
- పటాన్ చెరు మండలం పరిధి పాటియూ పీఎస్ స్కూల్ తనిఖీ




**పటాన్ చెరు, నవంబర్,17,(సిరి న్యూస్) :** విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కి ఉపాధ్యా యులు మరింత కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి, ఎస్ సి ఈ ఆర్ టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ అన్నారు. సోమవారం నాడు ఆయన మండల పరిధి లోని పాటి యూ పీ ఎస్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంగారెడ్డి జిల్లా ప్రత్యేక పర్యవేక్షణ అధికారిగా నియ మింపబడిన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ పాఠశాల క్లాస్ రూమ్ లను టీచర్లు చెబుతున్న విధానం స్వయంగా పరిశీలించారు. ఆయన క్లాస్ రూమ్ పరిశీలన కూడా చేశారు. పాఠశాల పరిశుభ్రంగా ఉండడం చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎఫ్ ఎల్ ఎన్ విధానం లో విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట మండల విద్యాధి కారి నాగేశ్వర్ నాయక్, రామ చంద్ర పురం మండల విద్యాధికారి పి పీ రాథోడ్, జిల్లా ఏ ఎం ఓ వెంకటేశం తదితరులు ఉన్నారు.

# కేతకీ ఆలయ అధికారుల నిర్లక్ష్యం భక్తులకు అవస్థలు

జిల్లా దేవాదాయ ధర్మాదాయ సహాయ కమీషనర్‌కు భక్తుడి పిర్యాదు ఝరాసంగం నవంబర్ 17 సిరి న్యూస్: పవిత్ర శైవక్షేత్ర మైన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారని దీనికి ఆలయ అధికారులే కారణమని వారిపై చర్యలు తీసుకోవాలని రుద్ర అశోక్ అనే భక్తుడు సంగారెడ్డి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ కు పిర్యాదు చేశారు. ఆలయానికి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు దర్మదర్శనం క్యూలైన్‌లో వెళ్లుతుంటే కొంత మంది ఆలయ సిబ్బంది వారి వద్దకు వచ్చిన భక్తులను నేరుగా దొడ్డి దారినా స్వామి వారి దర్శనాలు చేయిస్తున్నారని దీంతో ఆలయానికి రావల్సిన టికెట్ల ఆదాయానికి గండి పడుతుందని పిర్యాదులో తెలిపారు. దర్మదర్శనంలో వెళ్ళే భక్తులకు దర్శనానికి గంటల తరబడి సమయం పడుతుందని దీంతో చిన్న పిల్లలతో వచ్చిన వారు



వృద్దులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నార న్నారు. స్వామి వారి అభిషేకాలు టికెట్లు లేకుండానే చేయిస్తున్నారని అభిషేకం నిష్టతో చేయడం లేదన్నారు. ఇదేమిటని ఓ అర్చకున్ని ప్రశ్నిస్తే ఎవరికైనా చెప్పుకో అని నిర్లక్షంగా సమాధానం ఇచ్చాడని ఆయన తెలిపారు. ఈ విషయమై స్థానిక ఈఓ, చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళుదామని చూస్తే వారు అందుబాటులో లేక పోవడంతో సహాయ కమీషనర్‌కు పిర్యాదు చేయడం జరిగింద న్నారు. అధికారులు స్పందించి విధుల్లో నిర్లక్షం వహిస్తున్న సిబ్బందిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## సంయుక్త బృందాల ఆధ్వర్యంలో
# రైతు, క్షేత్రాల సందర్శన

**చేగుంట నవంబర్ 17 (సిరి న్యూస్):** చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, రైతు సంయుక్త బృందం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఒక ప్రైవేటు కంపెనీకి చెందిన విత్తనాలను అభివృద్ధి చేసే క్రమంలో వరి పంట ఆశించినంత దిగుబడి లేదు అని చేసిన ఫిర్యాదు మేరకు, జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, తెలంగాణ విత్తనాలు అభివృద్ధి సంస్థ తెలంగాణ విత్తన ధ్రువీకరణ సంస్థ ఆధ్వర్యంలో కమిటీగా రూపొందించి,ఈ కమిటీ ఆధ్వర్యంలో సంయుక్త క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది ఈ గ్రామ శివారులో వివిధ రైతులకు సంబంధించిన వరి పంటను పరిశీలించడం జరిగింది,పంట వివిధ దశలో ఆశించిన చీడపీడలు, పంట యొక్క పెరుగుదల వరిలో వచ్చే పిలకలు సంఖ్య, పంట యొక్క అభివృద్ధిలో కీలక దశలను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కే. రాహుల్ విశ్వకర్మ, డా. ఎ. నిర్మల, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్. విజయ నిర్మల, మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, తెలంగాణ విత్తన, సేంద్రియ ధ్రువీకరణ సంస్థ సహాయ సంచాలకులు ఎం. శివకుమార్, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ అతుల్ కుమార్ జైన్, వ్యవసాయ అధికారి రాజనారాయణ, వ్యవసాయ టెక్నికల్ అధికారి వందన, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చివరి సోమవారం
# పోటెత్తిన భక్తులు

**▪ ప్రత్యేక అభిషేకాలు, రుద్ర హోమం, కుంకుమార్చనలు అన్నదాన కార్యక్రమం**

**అమీన్ పూర్, నవంబర్ 17, (సిరి న్యూస్):** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగ ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగ ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, హోమం, ప్రత్యేక పూజలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు వైభవంగ నిర్వహించారు, అమ్మవారికి ప్రత్యేక కుంకుమ అర్చనలు జరిపారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ దంపతులు, కమిటీ సభ్యులు, భక్తులు హోమంలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. పటాన్ చేరు డి.ఎస్.పి ప్రభాకర్ విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు, తదుపరి ఆలయ ప్రాంగణంలోని అన్నదాన సత్రంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, అన్నదానానికి దాతలు బిల్డర్ వెంకట్ నరసింహ 51,000/- రూపాయలు, కొండాపూర్ కు చెందిన నాను మునిశేఖర్ రెడ్డి 100101/-రూపాయల విరాళం అందజేశారు, వారికి వారి కుటుంబ సభ్యులకి మల్లికార్జున స్వామి ఆశీస్సులు నిండుగ లభించాలని కోరుకుంటూ, ఆలయ అభివృద్ధికి దాతలు పెద్దఎత్తున తోడ్పడి స్వామివారి కృపా కటాక్షలకు పాత్రులు కాగలరని చైర్మన్ సుధాకర్ యాదవ్ కోరారు, కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగ భక్తులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగిస్తూ స్వామివారికి వారి భక్తిని చాటుకున్నారు. ఈనాటి ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు మల్లికార్జున్ రెడ్డి, వారి అధికార బృందం, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## మల్లికార్జున భ్రమరాంబిక ఆలయంలో
# కార్తీకమాసం దీపోత్సవం





**పెద్ద శంకరంపేట నవంబర్ 17 సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట పరిధిలోని గురుపాదిగుట్ట లో గల శ్రీ మల్లికార్జున భ్రమరాంబిక స్వామివారికి కార్తీక మాసం దీపోత్సవం ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ మల్లికార్జున బ్రమరాంబిక ఆలయం లో సోమవారం రోజున ఉదయం నుండి శివునికి అభిషేకం పూజ కార్యక్రమాలు నిర్వహించి గురుపాదిగుట్ట ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి స్వప్న కనకరాజు ఆధ్వర్యంలో కార్తీకమాసం దీపోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం శ్రీ మల్లికార్జున బ్రమరాంబిక మహాపూజ చండీయాగం మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం , సహస్ర లింగార్చన ,లక్ష బిల్వార్చన అనంతరం భక్తులకు అన్నదాన వితరణ.. సాయం సంధ్యా వేళలో దీపోత్సవం.. తదుపరి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**అల్లాదుర్గం. సిరి న్యూస్ (నవంబర్ 17):** ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాంపూర్ శివారులోని 161 జాతీయ రహదారిపై సోమవారం వెలుగు చూసింది. పోలీసులు కుటుంబీకుల కథనం ప్రకారం పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని కోలపల్లి గ్రామానికి చెందిన ఆగు హమ్మద్ హుస్సేన్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం తన ఆటోలో ప్రయాణికులను అల్లాదుర్గం రేణుక ఎల్లమ్మ దేవాలయానికి అమ్మవారి దర్శనానికి తీసుకువచ్చాడు. తిరిగి రాత్రి వెళుతుండగా మండల పరిధిలోని రాంపూర్ జాతీయ రహదారిపై నిర్లక్ష్యంగా వేసిన వడ్ల కుప్పల ను ఆటో ఢీకొని బోల్తా కొట్టడంతో డ్రైవర్ ఆగు అహ్మద్ హుస్సేన్ పై ఆటో మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతిని బంధువుల ఫిర్యాదు మేరకు రోడ్డు నిబంధనలకు పాటించకుండా వడ్ల కుప్పలు వేసిన రాంపూర్ గ్రామానికి చెందిన చెట్టుకింది పాపయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ వివరించారు.

## పోలీస్ కమీషనర్ తో ఫోన్ఇన్ కార్యక్రమం ప్రారంభం



**సిద్దిపేట, నవంబర్ 17 (సిరి న్యూస్) :** సిద్దిపేట జిల్లా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, సమస్యలు స్వీకరించి వాటిని పరిష్కరించే లక్ష్యంతో "వారంలో ఒకరోజు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ పరిసరాలలో గమనించిన నేర కార్యకలాపాలు మరియు ప్రజా సమస్యలు వంటి ముఖ్యమైన అంశాల గురించి నేరుగామాట్లాడవచ్చని.ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు చరవాణి నెంబర్ 8712667100, 8712667306, 8712667371 కు ఫోన్ చేసి వివరించాలని.ప్రజలు, పోలీసుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందని ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు అందిన ప్రతి ఫిర్యాదును గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుందన్నారు

# కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న బిస్లరీ వాటర్ కంపెనీ యాజమాన్యం




- యూనియన్ పెట్టుకుంటే సస్పెండ్, చార్జిషీట్ లతో కార్మికులపై వేధింపు
- తొలగించిన కార్మికులను బేషరతుగా తక్షణమే వీధుల్లోకి తీసుకోవాలి
- కంపెనీ సెక్యూరిటీ ఉండగా బౌన్సర్లు ఎందుకు..?
- ఐడీఏ పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ అతిమేల మాణిక్
- బిస్లరీ పరిశ్రమ ఎదుట కార్మికుల ఆందోళన

**పటాన్ చెరు, నవంబర్,17, (సిరి న్యూస్)** :కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలకు బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వాటర్ కంపెనీ యాజమాన్యం పాల్పడుతుందని ఐడిఏ పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ అతిమేల మాణిక్ అన్నారు. ఐడిఏ పాశ మైలారం లోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ కార్మికులు ఆందోళన చేసారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ చట్టబద్ధంగా కార్మికులు యూనియన్ పెట్టుకున్నందుకు యాజమాన్యం అక్రమంగా సస్పెండ్ చార్జిషీట్ లు ఇస్తూ వేధింపులకు పాల్పడుతుందని అన్నారు. సస్పెండ్ చేసిన కార్మికులను బేషరతుగా తక్షణమే విధులలోకి తీసుకోవాలని అన్నారు. వాటర్ కంపెనీలో కార్మికులు వాటర్ తాగితే జరిమానా వేస్తారా...? అని ప్రశ్నించారు. కనీస సౌకర్యాలు తాగునీరు మూత్రశాలలు, క్యాంటీన్, ట్రాన్స్పోర్ట్ రెస్ట్ రూమ్, కల్పించవలసిన బాధ్యత యాజమాన్యంది కాదా అని ఆయన ప్రశ్నించారు. 12 గంటల డ్యూటీ చేయించుకొని డబ్బులు ఇవ్వకపోవడం నేరం కాదా..? అని అన్నారు. కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు యాజమాన్యం అవలంబిస్తుందని ఆరోపించారు. కార్మిక శాఖ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డైరెక్టర్ ఫ్యాక్టరీస్, అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చుట్టాలను ఉల్లంఘిస్తున్న బిస్లరి యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, బిస్లరి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, ట్రెజరర్ నవీన్, జాయింట్ సెక్రెటరీ అజయ్, కమిటీ సభ్యులు రాము, తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ లైన్ తెగిపడి మూడు గేదెల మృత్యు వాత

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే గేదెలు మృతి చెందాయి
- బాధితుడు లక్ష్మీనారాయణ ఆవేదన



**పటాన్ చెరు, నవంబర్ 17 (సిరి న్యూస్)** : పటాన్ చెరు మండలం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధి చిన్న కంజర్ల గ్రామంలో గొల్ల లక్ష్మీ నారాయణ కు చెందిన మూడు గేదెలు కరెంట్ వైర్లు తెగి పడి మృత్యు వాత పడ్డాయి. మేతకు వేయడానికి వచ్చిన మూడు గేదెలు మృతి చెందడంతో ఆ ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్న కంజర్ల, అందూర్ గ్రామాల మధ్య మేత వేయడానికి వెళుతుండగా విద్యుత్ స్తంభాల ఎల్ టి లైన్ తెగపడి ఈ సంఘటన చోటు చేసుకుంది. మూడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందడంతో రైతు లక్ష్మీ నారాయణ కు మొత్తం నాలుగున్నర లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. ఒక్కొక్క గేదె ఖరీదు సుమారు 1,50,000 ఉంటుందని గొల్ల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ గేదెలే తనకు జీవనాధారం అని బాధితుడు వాపోయారు. తనకు ఇవే జీవన ఆధారం కాబట్టి ప్రభుత్వ అధికారులు తగిన నష్ట పరిహారం అందించాలని గ్రామస్థులు, లక్ష్మీ నారాయణ లు డిమాండ్ చేస్తున్నారు.

# చేసిన అప్పు తీర్చక ప్రాణాలు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది

- ఎస్సై లవ కుమార్

**వట్టిపల్లి నవంబర్ 17 (సిరిన్యూస్)** : వట్పల్లి మండల్ బూత్కూరు గ్రామానికి చెందిన దాదాయిపల్లి శంకరయ్య తండ్రి వీరయ్య వయస్సు:37 , కులం:కూర్మగొల్ల, అను అతడు తన కుటుంబ అవసరాల నిమిత్తం డబ్బు అవసరం అయినందుకు తెలిసిన వారి దగ్గర చేతి బాదలుగా డబ్బులను తీసుకున్నాడు . వాటిని ఇస్తానన్నా సమయానికి ఇవ్వలేక పోతున్నాను అని మనస్థాపానికి గురయ్యి తేదీ:16.11.2015 సా; 4 గంటలకు ఇంట్లో నుండి వ్యవసాయ పనికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేకపోగా కుటుంబ సభ్యులు వెతుకుతున్న సమయం లో తేదీ: 17.11.2025 ఉదయము 5 గంటల సమయంలో వారి యొక్క పత్తి చేనులో పడిపోయి ఉండగా కుటుంబ సభ్యులు పరిశీలించి చూడగా ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుమృతునియొక్క భార్య దాదాయిపల్లి అమృత దారఖాస్తు మెరకు వట్టిపల్లి ఎస్సై లవ కుమార్ కేసు నామోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా

# లింగన్నగారి ప్రసాద్ గౌడ్ ఎన్నిక



**అందోల్ నవంబర్ 17 (సిరి న్యూస్)** :అందోల్ నియోజకవర్గం కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలలో అందోల్ మండలం తలేల్మ గ్రామానికి చెందిన లింగన్న గారి ప్రసాద్ గౌడ్ ను రాష్ట్ర కమిటీ సమక్షంలో రెండవసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీలో చోటు కల్పించినందుకు జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నేను జిల్లాలోని గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడుతానని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు. నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో జరిగే రాష్ట్ర మహాసభలను జిల్లాలోని గౌడ సోదరులు కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లింగన్నగారి ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

- కాంగ్రెస్ యువజన నాయకుడు పెద్దపట్ల వినయ్ గౌడ్



**వట్టిపల్లి నవంబర్ 17 (సిరిన్యూస్)** : వట్టిపల్లి మండలంలోని కేరూర్ గ్రామంలో సోమవారం నాడు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు కేరూర్ గ్రామంలో మంజూరైన లబ్ధిదారులకు 20 ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని మండల యువజన నాయకుడు పెద్దపట్ల వినయ్ గౌడ్ నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, కార్తీక్ గౌడ్, హౌసింగ్ ఏఈ, పంచాయతీ సెక్రెటరీ వంశీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల కుమార్, ప్రభాకర్ గౌడ్, సురేష్, మల్లేశం, జెన్నయ్య, ఉషయ్య, అడివయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్త అవసరం

- పటాన్ చెరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి
- పటాన్ చెరు లో అవగాహన సమావేశం




**పటాన్ చెరు, నవంబర్ 17 (సిరి న్యూస్)** : నేటి హైటెక్ యుగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్ది అదే తరహాలో సైబర్ నేరాలు కూడా పెరిగి పోతున్నాయని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ప్రజలు ఫోన్ ల ద్వారా ఆర్థిక లావాదేవీలు తక్కువ జరుపుకోవాలని, గుర్తు తెలియని ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ఎవ్వరికి ఏ పరిస్థితి లోనూ ఓ టీ పీ లు చెప్పకూడదన్నారు. సైబర్ నేరం జరిగిన తరువాత బాధ పడే కంటే ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# బాలికలకు భరోసా కల్పించడమే షీటీం మోటీవ్



- షీటీం హెడ్ కానిస్టేబుల్ నజీర్

**ఝరాసంగం నవంబర్ 17 సిరి న్యూస్)** : సమాజంలో చిన్న పిల్లలు ముఖ్యంగా బాలికలు లైంగిక వేధింపులకు గురికాకుండా వారికి భరోసా కల్పించడానికే షీ టీం పని చేస్తుందని జహీరాబాద్ డివిజన్ షీ టీం హెడ్ కానిస్టేబుల్ నజీర్ అన్నారు. సోమవారం ఝరాసంగం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాలతో అడిషినల్ ఎస్పీ రవిందర్‌రావు, డీఎస్పీ సైదానాయక్, టౌన్ సీఐ శివలింగం అద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు అ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు లైంగిక వేధింపుల విషయంలో ఫోక్సో కేసు నమోదైతే మూడు నెలల వరకు బేయిల్ దొరకదని దీంతో ఉజ్వల భవిష్యత్తును కోల్పోతారన్నారు. విద్యార్ధలు చదువుకు ప్రాధాన్యమివ్వాలని వీటికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ 2 నారాయణ, షీ టీం కానిస్టేబుల్ గౌతమి,ప్రధానోపాధ్యులు మల్లన్న, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమైక్యతకు బాటలు వేసే వన భోజనాలు



- ఆర్సీపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్

**పటాన్ చెరు,నవంబర్,17,(సిరి న్యూస్):** ప్రతి ఏటా కార్తీక మాసంలో నిర్వహించే వన భోజనాలు సమైక్యత కు బాటలు వేస్తాయని రామ చంద్ర పురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ అన్నారు. సోమవారం కార్తీక మాసంలో చివరి రోజు కావడంతో రామ చంద్ర పురం డివిజన్ విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో దీప్తి శ్రీ నగర్ లోని ధర్మ క్షేత్రం లో సామూహిక వన భోజనాల కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ మాట్లాడుతూ... ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ప్రజల్లో మరింత విశ్వాసం, చైతన్యం కల్పిస్తామన్నారు. దాదాపు 80 మంది విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయులు ఇలా సంఘటితంగా కార్య క్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. అనంతరం పలువురు విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయులు వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించి రోజంతా ఉల్లాసం గా గడిపారు. ఈ కార్య క్రమంలో డివిజన్ సంఘం అధ్యక్షులు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, ఆర్థిక కార్యదర్శి బసవరాజు, ప్రకాష్, చంద్రా రెడ్డి, రామచంద్ర గౌడ్, సిద్ది రాములు, కే వి రవీందర్, గుండం మోహన్ రెడ్డి,జగ్గారెడ్డి, ప్రవీణా తదితరులు పాల్గొన్నారు.



# విలేఖరి ఇంట్లో భారీ చోరీ

- 13 తులాల బంగారం, 80 తులాల వెండి ఎత్తుకెళ్లిన దొంగలు



**జహీరాబాద్, సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో నివాసముంటున్న సీనియర్ జర్నలిస్ట్, మాజీ వార్త విలేఖరి జె.శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఆదివారం గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు విరుగొట్టి 13 తులాల బంగారు ఆభరణాలు, 80 తులాల వెండి సామాగ్రి ఎత్తుకెళ్లారు. జహీరాబాద్ డిఎస్పి సైదా, ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి బంధువుల వివాహానికి వెళ్లారు. వివాహం ముగించుకొని ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడం, బీరువాలోని సామానంతా చిందర వందర పడి ఉండడం చూశారు. బీరువాలో ఉంచిన 13 తులాల బంగారు ఆభరణాలు, 80 తులాల వెండి సామాగ్రి దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. దొంగతనం జరిగిన విషయాన్ని జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి జహీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన విధానాన్ని పరిశీలించారు. సంగారెడ్డి నుంచి క్లూస్ టీమ్ ను రప్పించి దొంగల ఆనవాళ్లను సేకరించారు. కాలనీ వద్ద ఉన్న సిసి కెమెరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు సోమవారం జహీరాబాద్ డిఎస్పి సైదా, సిఐ శివలింగం, ఎస్సై వినయ్ కుమార్ దొంగతనం జరిగిన ప్రాంతాన్ని మరోసారి పరిశీలించి ఆ చుట్టుపక్కల ఉన్న సిసి కెమెరాల పుటేజీలను స్టేషన్కు తీసుకెళ్లి పరిశీలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి సైదా తెలిపారు.

# రసాయన శాస్త్రంలో నీరజ వడగంకు పీహెచ్డీ



**పటాన్ చెరు, నవంబర్,17, (సిరి న్యూస్) :** హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నీరజ వడగం డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'లిక్విడ్ క్రోమాటోగ్రఫీని ఉపయోగించి ఫార్మాస్యూటికల్ డోసేజ్ ఫారమ్‌లలో చిరల్ మలినాలను వేరు చేయడం, పరిమాణాత్మక అంచనా వేయడం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరి దాస్యం సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నీరజ పరిశోధన ఔషధ విశ్లేషణాత్మక శాస్త్రానికి విలువైన సహకారాన్ని అందిస్తోందన్నారు. ఆమె కీలక ఔషధాలలో చిరల్ మలినాల యొక్క స్టీరియోసెలెక్టివ్ విభజన, పరిమాణీకరణ కోసం బలమైన, స్థిరత్వాన్ని సూచించే క్రోమాటోగ్రఫీ పద్ధతులను అభివృద్ధి చేశారు. ఇది ఔషధ సూత్రీకరణ లలో మెరుగైన నాణ్యత, భద్రతను నిర్ధారిస్తుందన్నారు. డాక్టర్ నీరజ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఆమెను అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చివరి సోమవారం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**పటాన్ చెరు,నవంబర్, 17, (సిరి న్యూస్) :** పటాన్ చెరు పరిధి లోని చైతన్య నగర్ లో గల శ్రీ మహాదేవుడి ఆలయాన్ని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేశ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు మాసాన్ పల్లి విద్యార్థుల ఎంపిక




**కల్హేర్, నవంబర్, 17, (సిరి న్యూస్) :** ఉమ్మడి మెదక్ జిల్లా రెజిలింగ్ పోటీలు ఈరోజు నిజాంపేట మండల కేంద్రం లో నిర్వహించారు. ఈ పోటీలలో జడ్పిహెచ్ఎస్ మాసాన్ పల్లి ఉన్నత పాఠశాల నుండి ఏడు మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సురేష్, పీ ఈ టీ సుధాకర్ లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఎక్కడ, ఎప్పుడు, అనేది ఇంకా స్పష్టం కాలేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# ఘనంగా 14వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- హాజరైన ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు



**అమీన్ పూర్, నవంబర్ 17, (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మునిసిపల్ పరిధి బీరంగూడ మల్లికార్జున హిల్స్ కాలనీలో మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహగౌడ్, వారి అన్న నందారం రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో 14 వ మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగ నిర్వహించారు. కన్నెస్వామి నందారం భరత్ గౌడ్, సందీప్ గౌడ్ సాన్నిధ్యంలో వేదపండితులు, మంత్రోచ్చారణల నడుమ అరుణ్ గురు స్వామి తాంత్రిక ప్రత్యేక పూజలు నిర్వహించగ, అయ్యప్ప స్వాములు భక్తులు వేల సంఖ్యలో పాల్గొని పూజా ప్రాంగణమంత స్వామియే శరణం అయ్యప్ప అను శరణు ఘోషతో నిండిపోయింది. కార్యక్రమంలో భాగంగ సంగీత విభావరి గంగాపుత్ర నర్సింగ్ రావు వారి బృందం ఆలపించిన భక్తిరస గానాలు భక్తులను మైమరిపించాయి. అనంతరం నిర్వహించిన మహా పడిపూజలో భక్తులు పాలొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, స్థానిక పలు పార్టీల రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు, అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.



# పెరుగుతున్న చలి

- స్వెటర్ల షాపులకు జనం పరుగులు
- మధ్యప్రదేశ్ చెందిన అర్జున్.
- కరణ్ మాంగిలాల్





**అందోల్ నవంబర్ 17 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేట పట్టణంలో మధ్య ప్రదేశ్ కు చెందిన అర్జున్ కరణ్ మాంగిలాల్ అనే యువకులు గత 8 సంవత్సరాల నుండి జోగిపేట పట్టణంలో స్వెటర్లు , బెడ్ షీట్, మంకీ టోపీ, పిల్లలకు సంబంధించిన ఎయిర్ ఫోన్, చాబ్లేక లాంటి అనేక రకాలైన చలి తీవ్రత నుంచి తట్టుకునేలా జోగిపేట పట్టణంలో రోడ్డుపై టాపర్లతో షాపు లాగా అలంకరించుకొని వాటిలో అనేక రకాల చలి తీవ్రత నుంచి కాపాడుకునే వస్తువులను అమ్ముతున్నారు. గత వారం రోజుల నుండి చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు షాప్ల వద్దకు జనం పెద్ద ఎత్తున రావడం జరుగుతుంది. ప్రజలు వస్తున్న సందర్భాల్లో ఆ షాపు నిర్వహిస్తున్న యజమాన్యం ప్రజలకు అనుకూలమైనటువంటి ధరలలో బెడ్ షీట్ 350, మంకీ టోపీ 120, ఇయర్ ఫోన్ చాబ్లేక 150, బెడ్షీట్ సింగల్ పీస్ 100 ఇదా సరసమైన ధరలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డుపై క్రమశిక్షణతో ఒక సైడ్ పక్కన నిలబెట్టి అమ్ముతున్నారు. ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి మా దగ్గర ఉన్నటువంటి చలి తీవ్రతకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేస్తుంటే వస్తువులను కొనుగోలు చేస్తున్న ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అని మధ్యప్రదేశ్ కు చెందిన అర్జున్, కరుణ్ మాంగిలాల్ తెలియజేశారు.

